క్లుప్తంగా

'స్థానికులకే ఇసుక కేటాయించాలి'

చిన్నగూడూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న స్థానిక లబ్ధిదారులకే ఇసుక కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ తెలిపారు. బుధవారం డీటీ రాములును కలిసి ఇసుక అనుమతులు స్థానికులకు మాత్రమే ఇవ్వాలని వివరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి శ్రీను, ఆవుల భిక్షపతి, రాజు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

నెల్లికుదురు: శిథిలావస్థలో విశ్రాంతి భవనం అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికలో గతనెల 19న ప్రచురితమైన కథనానికి ప్రజాప్రతినిధులు స్పందించారు. శిథిలావస్థలో ఉన్న విశ్రాంతి భవన నిర్మాణం, కాంప్లెక్స్ నిర్మాణాలకు రూ.3.35కోట్లు మంజూరు చేస్తు ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఈసందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళీనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసం లక్ష్మారెడ్డి, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్ల వెంకటేష్, నరేందర్, భాస్కర్, మల్లేశం, ప్రకాశ్ పాల్గొన్నారు.

బీఎల్ఓలకు శిక్షణ

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓ)లకు బుధవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా తహసీల్దార్ చంద్రరాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. శిక్షణ అనంతరం బీఎల్ఓలకు పరీక్ష నిర్వహించారు.

నిధులు విడుదల చేయాలి

కురవి: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలకు నిధులు విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం కేజీబీవీ, మోడల్ స్కూల్, నేరడ, తట్టుపల్లి, సూదనపల్లి, కందికొండ పాఠశాలల్లో చేపట్టారు. కార్యక్రమంలో మంజుల, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, లక్ష్మయ్య, అష్మత్ పాషా, సురేష్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు రూరల్: పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలను టీపీటీఎఫ్ వారి ఆధ్వర్యంలో సందర్శించి సభ్యత్వ నమోదు నిర్వహించారు

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

బయ్యారం: సమస్యల పరిష్కారం కోసం నిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం బయ్యారంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు రామునాయక్, ప్రవీణ్, సుధాకర్, లింగ్య, వెంకన్న, రమేష్, మధుకర్‌రాజు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

గూడూరు: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు మాట్లాడారు. కేసముద్రంలో డిప్యూటీ సీఎం, మంత్రులు పాల్గొన్న సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పప్పుధాన్యాల సాగు పెంచాలి

కురవి: రైతులు పప్పు ధాన్యాల సాగును పెంచాలని మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఎల్ఆర్‌జీ 52 ఫౌండేషన్ కంది విత్తనాల బ్యాగును రైతులకు బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రసింహారావు, రైతులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు.

మంత్రి జన్మదిన వేడుకలు

గంగారం/కొత్తగూడ: మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, ముడిగ విజయ్‌కుమార్, ఈసం రమ సురేష్, వజ్జ సారయ్య, బిట్ల శ్రీను, సుంకరబోయిన మొగిళి పాల్గొన్నారు.

చినుకుపడితే బురదమయం

- లారీలు తిరుగుతుండటంతో ధ్వంసమైన బీటీ రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


వర్షానికి బురదగా మారిన బీటీ రోడ్డు

గార్ల: మండలంలోని బుద్దారం గ్రామానికి వెళ్లే బీటీ రహదారి వర్షాకాలంలో చిత్తడిగా మారి మట్టి రోడ్డును తలపిస్తోంది. 9ఏళ్ల క్రితం నిర్మించిన ఈ బీటీ రహదారి గుండా టిప్పర్లు, లారీలు తిరుగుతుండటంతో పూర్తిగా ధ్వంసమైంది. వర్షాలు కురిసిన సమయంలో చిత్తడిగా తయారవడంతో ద్విచక్రవాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది నుంచి బుద్దారం రైల్వేగేటు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండటంతో లారీలు, టిప్పర్ల తాకిడి ఎక్కువై రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదాలు జరకముందే సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి దెబ్బతిన్న బీటీ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ద్విచక్ర వాహనదారులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధిపై చర్చలకు బీఆర్ఎస్ సిద్ధం

- మాజీ మంత్రి సత్యవతిరాథోడ్


మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా, నియోజకవర్గం అభివృద్ధిపై చర్చలకు తాము సిద్ధం అని, కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మానుకోటకు ఆరుగురు మంత్రులు వచ్చి మానుకోట నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఏమాత్రం అందలేదన్నారు. సోమ్లాతండాలో రూ.100కోట్లతో చేపట్టిన పనుల్లో రూ. 99కోట్లు బీఆర్ఎస్ హయాంలోనే తెచ్చామన్నారు. ఫైనాన్స్ మినిస్టర్, ఉపముఖ్యమంత్రి మహబూబాబాద్ అభివృద్ధికి ఏం నిధులు ప్రకటించారో చెప్పలేదని, పంచలు కట్టుకుని వచ్చిన వారంతా రైతులు కాదన్నారు. కేసీఆర్ ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించారో ఉపముఖ్యమంత్రి విమర్శించడం సరికాదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లపై ఎందుకు శాపనార్థాలు పెడుతున్నావని మంత్రి సీతక్కను ప్రశ్నించారు. అభివృద్ధిపై మాట్లాడుకోవాలే తప్పా, ఒకరినొకరు విమర్శించుకోవడం రాజకీయం కాదన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయిని రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, లూనావత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ రూ.6వేలకు పెంచి ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆసరా పింఛన్ రూ.6వేలకు పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఇసినపల్లి అశోక్, జిల్లా ఇన్‌చార్జ్ బి.మహేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అనుబంధ సంఘాల సమావేశం బుధవారం కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వికలాంగులు, వృద్ధులు, వితంతులకు పింఛన్లు పెంచి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 13వ తేదీన చేపట్టిన జిల్లాస్థాయి సదస్సును విజయవంతం చేయాలన్నారు. సదస్సుకు అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాష, వినోద్‌రెడ్డి, ప్రశాంత్, ఎంఎస్‌పీ యాకన్న, ఇరుగు రవి, కపిత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోట నరేష్, వైద్యులు రాధాకృష్ణ, శ్రీకాంత్, శైలజ, శోభరాణి, సుశీల దేవి, సోమన్న పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

డోర్నకల్: స్థానిక గ్రంథాలయంలో పాఠకుల కోసం మెరుగైన వసతులు కల్పించాలని ఆర్టీఐ ప్రొటక్షన్ కమిటీ నియోజకవర్గ ప్రెసిడెంట్ కుందోజు లవన్ కోరారు. బుధవారం గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. గ్రంథాలయంలో వసతులు లేక పాఠకులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపార.

సమస్యల పరిష్కారానికి కృషి


కేసముద్రం: వేడుకల్లో పాల్గొన్న సంఘం నాయకులు

తొర్రూరు: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని సంఘ హాస్టళ్ల కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్ అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో గంగధారి సిద్ధు, మనోజ్, సాయి, మహేష్, రవి, కార్తీక్ పాల్గొన్నారు.

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జంగిలి ముఖేష్, నూనావత్ గణేష్, భుక్య మహేష్, చాణిక్య, అజయ్, వరుణ్, సాయి దత్త, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎం సర్వీసులు క్రమబద్ధీకరించాలి


తొర్రూరు: ఆందోళన చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

తొర్రూరు: జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. దశాబ్దన్నర కాలంగా సేవలందిస్తున్న రెండో ఏఎన్ఎంలపై ప్రభుత్వం జాలి చూపాలని, సర్వీసులు క్రమబద్ధీకరించడంతోపాటు సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు శోభ, ప్రేమలత, జ్యోత్స్న, శారద, సృజన, నాగజ్యోతి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలోని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని సెకండ్, థర్డ్ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట బుధవారం నిరసన తెలిపి మాట్లాడారు. ఈ నిరసనలో శ్రీమతి, కవిత, రాణి, జ్యోతి, రమాదేవి, విజయ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కార్మికులకు నష్టం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు.
- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు


కేసముద్రం: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు


కురవి: ఆందోళన చేస్తున్న వామపక్షాల నాయకులు


డోర్నకల్: ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు


పెద్దవంగర: నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది



గూడూరులో..


తొర్రూరులో..


మరిపెడలో..



నర్సింహులపేటలో..


గార్లలో..


నెల్లికుదురు: అంబేడ్కర్ సెంటర్‌లో..

సైబర్ నేరాలపై అవగాహన


గార్ల: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజకుమారి

గార్ల: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి సూచించారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ ఎకానమి, సైబర్ నేరాలపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిజిటల్ ఎకానమి కౌన్సిలర్లు భూక్యా హరిప్రసాద్, భాస్కర్, అమర్‌నాథ్, అధ్యాపకులు వేముల రవీందర్, ప్రసాదరావు, శ్రీనివాస్, చాంప్ల పాల్గొన్నారు.

సైబర్ క్రైంపై అవగాహన పెంచుకోవాలి

బయ్యారం: సైబర్‌క్రైంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సభ్యులు హరిప్రసాద్, భాస్కర్, అమర్‌నాథ్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్‌క్రైంపై నిర్వహించిన సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పొద్దన్నారు. ఈ సమావేశంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ పీఓ సంతోష్ పాల్గొన్నారు.

గ్రామాన్ని మండలంలో కలపాలి


ఫిర్యాదు పత్రం చూపిస్తున్న గ్రామస్తులు

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామాన్ని కురవి మండలంలో కలిపితేనే ఎంపీటీసీ స్థానం అయ్యగారిపల్లిలో కలపాలని, లేని పక్షంలో సీరోలు మండలం చింతపల్లి ఎంపీటీసీ స్థానంలో కలపాలని గ్రామస్తులు కలెక్టర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ స్థానాల చేర్పులు మార్పులపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తున్న క్రమంలో బుధవారం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన మలిశెట్టి వేణు, సొడం వెంకన్న ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తూరు(సీ) గ్రామాన్ని సీరోలు మండలంలో కలిపారని తెలిపారు. ప్రస్తుతం గ్రామాన్ని కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామ ఎంపీటీసీ స్థానంలో కలపడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. కార్యక్రమంలో కర్ల, దయ్యాల బాబు, చిప్పరపల్లి వెంకన్న, వీరిశెట్టి శ్రీను, కొంపెల్లి మలయ్య, మలిశెట్టి సంపత్, సూడి సందీప్‌రెడ్డి, రాయభారపు వినయ్‌కుమార్, కందుల యాకూబ్ పాల్గొన్నారు.

సిద్ధాంతం కోసం పోరాడిన యోధుడు


మాట్లాడుతున్న నాగయ్య

మరిపెడ రూరల్: నమ్మిన సిద్ధాంతం కోసం గ్రామంలో కడవరకు పోరాడిన యోధుడు, అమరజీవి లింగంపల్లి భిక్షపతి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. బుధవారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్‌లో భిక్షపతి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, నాయకులు సూర్జపు సోమయ్య, గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలలో పాము కలకలం

మరిపెడ రూరల్: పాఠశాల్లోకి పాము రావడంతో పిల్లలు భయాందోళనకు గురైన సంఘటన మండలంలోని వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. హెచ్‌ఎం రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థుల హాజరు తీసకుంటున్న క్రమంలో ఒక్కసారిగా వరండాలోకి పాము వచ్చిందన్నాడు. పామును గమనించి హెచ్‌ఎం పిల్లలను గదిలోనుంచి బయటకు వెళ్లకుండా అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థి చేయూత

మరిపెడ రూరల్: మరిపెడ మండలం పర్కజల తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి బానోతు అనిల్ కుమార్ షూ బుధవారం పంపిణీ చేశాడు. గ్రీన్ మ్యాట్ సైతం బహూకరించి ప్రహరీ ఏర్పాటు చేయించాడు.

భూ తగాదాలో ఒకరిపై కేసు

దంతాలపల్లి: భూతగాదాలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పిల్లల రాజు బుధవారం తెలిపారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని వేములపల్లి చివారు పంతులు తండాకు చెందిన బానోత్ చంద్రం తన వ్యవసాయ భుమి వద్ద కాలువ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అదే తండాకు చెందిన బానోత్ సోములు పనిచేస్తున్న చంద్రం దగ్గరకు వచ్చి అకారణంగా పక్కనే ఉన్న పారతో చంద్రంను నానా భూతులు తిడుతూ.. పారతో కొట్టగా చంద్రంకు గాయాలయ్యాయి. చంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోములుపై కేసు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నివాళి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని వీఎస్.లక్ష్మీపురం గ్రామపంచాయతీ కారోబార్ కొమ్ము పుల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, ఎంపీఓ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరీ, జిల్లా జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు ధర్మారపు సుధాకర్ రూ.10వేలు జీపీ నిధుల నుంచి నగదు బాధిత కుటుంబానికి అందజేశారు.

నోట్ బుక్స్ అందజేత

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు తాట్యతండా(ఖాసీంతండా) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్రైట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బోడ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు బుధవారం అందజేశారు.

నానో యూరియాపై అవగాహన

గూడూరు: మండల కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్‌మాలిక్ నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియాతో పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందని తెలిపారు. మొక్కలకు నత్రజని అందుతుందని, ఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాక నానో యూరియాతో పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని సీతానగరం శివారు కొమ్ములవంచలో విద్యుదాఘాతంతో చేరాల సోమయ్య ఇల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. బుధవారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాడి మల్లేష్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, రమణారెడ్డి, మంగీలాల్ ఆర్థికసాయం, సరుకులు అందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై సదస్సు

డోర్నకల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బుధవారం వెన్నారం, చిలుకోడు, రావిగూడెం, గొల్లచర్ల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. వెన్నారం సదుస్సలో ఎంపీడీఓ శ్రీనివాసనాయక్ మాట్లాడారు.

పాఠశాల యాజమాన్యంపై ఫిర్యాదు

గార్ల: గార్లలోని నిర్మలా హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి రోహన్ పాఠశాలలో ఆడుకుంటుండగా ముఖంపై తీవ్రగాయమైంది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలుడి తండ్రి హరిబాబుకి ఫోన్ చేసి మీ బాబు కిందపడగా తీవ్రగాయమైంది వచ్చి తీసుకెళ్లండి అని చెప్పాడు. నేను ఖమ్మంలో ఉన్నాను బాలుడికి చికిత్స చేయించండని వేడుకున్నాడు. మాకు తెలియదు మీరే వచ్చి తీసుకెళ్లండని చెప్పడంతో బాలుడి తల్లి పాఠశాలకు వెళ్లి తీసుకొని ఆసుపత్రికి తీసుకెళ్లగా బాలుడి ముఖంపై తీవ్రగాయం కావడంతో వైద్యసిబ్బంది 3 కుట్లు వేసి చికిత్స చేశారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని బాలుడి తండ్రి హరిబాబు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎల్లంపేట, వెంకట్‌తండా గ్రామ పంచాయతీలో పలు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపుల్లో మరిపెడ ఏఓ బోడ వీరాసింగ్ బుధవారం తనిఖీ చేశారు.

బయ్యారం: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని రెండు ఎరువుల షాపుల్లో బుధవారం తహసీల్దార్ నాగరాజు, ఏఓ రాంజీ, ఎస్సై తిరుపతి ఎరువులషాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ అఖిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి


మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

మరిపెడ రూరల్: విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలని, మూఢనమ్మకాలను నమ్మవద్దని నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మండలం ఎల్లంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సందర్శించింది. ఈసందర్భంగా వారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చెలిమల రాజేశ్వర్, రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రాజా, చెకుముకి కన్వీనర్ దయాకర్, హెచ్‌ఎం బి.భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.